## కోనాపూర్ పెద్దతండా ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 10 లక్షల సిడిపి నిధులు

**రామాయంపేట, జూలై 11 ప్రభాతవార్త:** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామ పంచాయితీకి చెందిన పెద్దతండాకు ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సీడీపీ) నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించబోయే పెద్దతండా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన ఉత్తర్వులను కోనాపూర్ బీఆర్ఎస్ నాయకులు సాగర్, పెద్దతండా గిరిజన నాయకులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అందజేశారు. నెల రోజుల క్రితం కోనాపూర్ పెద్దతండాలో సేవాలాల్, జగదాంబ ఆలయ ప్రతిష్టకు హాజరైన సందర్భంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. హామీ నెరవేర్చినందుకు ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు సాగర్ ఆధ్వర్యంలో పెద్దతండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ బీఆర్ఎస్ నాయకులు సాగర్, పెద్దతండా మహారాజ్, తండా నాయకులు ఉమ్ల, నరేష్, సీతారం, వినోద్, మంగ్యా, ప్రవీణ్, దుర్గా, బాబు, విఠల్, పిక్లా, లాల్యా, ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్

### -డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, జూలై11 ప్రభాతవార్త:** అమెరికా ఎన్ఆర్ఐల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ వక్రీకరించిందని మెదక్ డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుతిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో చిన్న, సన్నకారు రైతులకు 8 గంటల ఉచిత విద్యుత్ సరిపోతుంది కానీ, మేము 24 గంటల ఉచిత్ విద్యుత్ ఇచ్చి తీరుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిన విషయం బీఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. నాడు వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కేసీఆర్ చంద్రబాబు ప్రక్క ఉన్న విషయం గుర్తు చేసుకోవాలన్నారు. మేము రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు పని చేస్తామని, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై మాట్లాడారన్నారు. రైతులను తప్పుదోవ పట్టించడానికే కేటీఆర్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.



మాట్లాడుతున్న మహేష్

## మంత్రి హరీష్‌రావుపై విమర్శలు చేస్తే ఊరుకోం

### బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు మహేష్

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** సిద్దిపేట గడ్డపై ప్రజలు ఛీకొట్టిన చెల్లని రూపాయి బిజెపి నాయకులు నాయిని నరోత్తంరెడ్డికి ప్రజా సంక్షేమం, అభివృద్ధియే ధ్యేయంగా 24 గంటలు పని చేస్తున్న మంత్రి హరీష్‌రావును విమర్శించే నైతిక హక్కు లేదని బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు మెరుగు మహేష్ మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో బిజెపి నుంచి పోటీ చేసి డిపాజిట్ కోల్పోయిన నరోత్తంరెడ్డి మంత్రి హరీష్‌రావును విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. రిగ్గింగ్ అంటే సిద్దిపేట ప్రజలకు తెలియదని అది మీ పాలిత ప్రాంతాలు ఉత్తరప్రదేశ్, గుజరాత్ లాంటి ప్రాంతాల్లో జరుగుతుందన్నారు. హరీష్‌రావుపై అవినీతి ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదలు వల్లించినట్లుగా ఉంటుందన్నారు. నరోత్తంరెడ్డి చేసిన మోసాలపై కరీంనగర్ పోలీసు స్టేషన్‌లో అనేక కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. దొంగ నోట్ల వ్యాపారం చేసి దొరికిపోయిన నరోత్తంరెడ్డి నోరు జాగ్రత్త అని హెచ్చరించారు. సమావేశంలో బిఆర్ఎస్‌వి, బిఆర్ఎస్ నాయకులు మహిపాల్‌గౌడ్, శ్యామ్ యాదవ్, కనకరాజు, రమేష్, రాజు, రవి, అరవింద్‌రెడ్డి, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్, వీవీ ప్యాట్‌లపై అవగాహన



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్లు రమేష్, ప్రతిమసింగ్

**మెదక్ అర్బన్, జూలై 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌తో ప్రారంభించారు. ఇందులో భాగంగా మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రాలలో ఆర్డీవో కార్యాలయంలో కూడా ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. రెండు నియోజకవర్గాల్లో గల అన్ని కేంద్రాల పరిధిలో కూడా సంచార ప్రదర్శన వాహనాల ద్వారా కూడా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలియజేశారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, కలెక్టరేట్ ఏవో యూనస్, ఎలక్షన్ సూపరింటిండెంట్ హరిదీప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత కరెంటు వద్దనడం సిగ్గుచేటు

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జూలై 11 (ప్రభాతవార్త):** రైతులకు ఉచిత కరెంటు అవసరం లేదని, ఎనిమిది గంటలు ఇస్తే సరిపోతుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలపై ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు సైతం రైతులను హరిగోస పెట్టాడని, అదే తరహాలో రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం మంచిపద్ధతి కాదనడం రైతులను నట్టేట ముంచే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. టిపిసిసి కుర్చీకి, సిఎం కుర్చీకి గ్యారంటీ లేకనే మతి భ్రమించి ఇష్టారీతిన మాట్లాడుతున్నారన్నారు. మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని ఒకసారి, 8 గంటలు ఇస్తే సరిపోతుందని మరోసారి మాట్లాడుతున్నారని, ఈ మాటలతో రాష్ట్రంలో ఉన్న రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎదగడానికి అనేక అడ్డదారులు తొక్కిన రేవంత్‌రెడ్డి మరోసారి సిఎం సీటు కోసం తాపత్రయపడుతున్నారన్నారు. అధికార దాహమే తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి, రైతుల గురించి ఆలోచన చేయడంలేదని విమర్శించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపాక వైస్ ఎంపిపి దేవి రవీందర్, నాయకులు విరాసత్‌అలీ, నవాజ్‌మీరా, అక్కారం సర్పంచ్ బాల్‌చంద్రం తదితరులు ఉన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎంపిపి హరికృష్ణ ఆగ్రహం

**శివ్వంపేట, జూలై11 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని విషం చిమ్మడంపై మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రైతులకు 24 గంటల ఉచిత్ విద్యుత్ ఇస్తుంటే దానిని వ్యతిరేకిస్తూ మూడు గంటలే ఇస్తే సరిపోతుందని వెటకారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని ఎంపీపీ హరికృష్ణ సూచించారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడితే రానున్న రోజుల్లో రైతులు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

**నేడు శివ్వంపేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించే రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని విజయవంతమయ్యే విధంగా పెద్దఎత్తున కార్యకర్తలు తరలి రావాలని మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ మంగళవారం మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

## అధునాతన పద్ధతిలో సమీకృత కార్యాలయాల భవన నిర్మాణం

### -కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**హుస్నాబాద్, జూలై 11,ప్రభాతవార్త**

అధునాతన పద్ధతిలో సమీకృత కార్యాలయాల భవన నిరా ్మణం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, నిర్మాణ ఏజెన్సీ, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో సుమారు మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ. 17 కోట్ల వ్యవయంతో ఈ బిల్డింగ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యుత్ కనెక్షన్‌కు ట్రాన్స్ ఫార్మర్‌తో పాటు పోల్స్ అమర్చాలని ఎస్సికి తెలిపారు. కార్యాలయానికి సరిపడేంత సంపు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని నిర్మాణ ఏజెన్సి సంపు నిర్మాణం పూర్తికాగానే మిషన్ భగీరథ ఈఈ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు.కొత్త భవనంలో కొత్త ఫర్నిచర్ సమకూర్చుకోవాలని, భవనంలో తహశీల్దార్, ఆర్డీవో,ఎంపిడివొ,వెటర్నరి,సబ్ రిజిస్టార్,మీటింగ్ హాల్‌లతో పాటు మరుగుదొడ్లు ప్రతీ గదిని పరిశీలించి ఏర్పాటు చేయాలన్నారు.మీటింగ్ హాల్‌లో కుర్చీలు, టేబుల్లు, అధునాతన మైక్ సెట్ అమర్చాలని, పనులు పూర్తి కాగానే బయట,లోపల చెత్త లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యాలయానికి వెళ్లేందుకు సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు, ఆఫీస్ కిందిభాగంలో పార్కింగ్,మొదటి అంతస్తు పూర్తి కావస్తోందని ఈ నెల చివరికల్లా కార్యాలయాన్ని పూర్తి చేసి ఆగస్టులో ప్రారంభానికి సిద్ధం చేయాలని ఇంజనీరింగ్,నిర్మాన ఏజెన్సీలను ఆదేశించారు.అనంతరం మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న బంజారా భవన్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భవనానికి సంబందించి అంచనా వ్యయం సమస్యల వల్ల నిర్మాణం స్లాబ్ వేసి విడిచిపెట్టారని పనులు ప్రారంభం కావాలంటే అదనపు మంజూరు కావాల్సి ఉందని,ఇందుకు కావాల్సిన అంచనా వ్యయ ఫైల్‌ను వెంటనే రూపొందించాలని పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్‌కు తెలిపారు. ట్రేబల్ వెల్ఫేర్ కమిషనర్‌తో మాట్లాడి కావాల్సిన నిధులు వచ్చాక నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. పనులు ప్రారంభంకాగానే భవనానికి సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బెన్‌షాలోమ్, తహశీల్దార్ గియాస్ ఉన్నిసా బేగంతో పాటు నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఐవోసి నిర్మాణ పనులు పరిశీలిస్తూ పలు సూచనలు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

## 20న జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం

### అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**మెదక్ అర్బన్, జూలై 11 ప్రభాతవార్త:**

కలెక్టరేట్‌లో మంగళవారం అదనపుకలెక్టర్ ప్రతిమ సింగ్ అధ్యక్షతన జాతీయ నులి పురుగుల దినోత్సవం కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంఈ నెల 20వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, మాప్ అప్ 27వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలో గల 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ మొత్తం 2 లక్షల 36 వేల మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. ఈ మాత్రలు అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో, అన్ని పాఠశాల్లో, జూనియర్ కాలేజీల్లో, మదర్సాలలో వేయాలని సూచించారు. ఈ మాత్రలు 1-2 పిల్లలకు సగం మాత్ర, 2-19 సంవత్సరాల మధ్య పిల్లలకు ఒక మాత్ర ఏదైనా ఆహారం తీసుకున్న తరువాత వేయాలని సూచించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం గురించి వివరించారు. దోమల వల్ల వచ్చే వ్యాధులు అయిన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా మొదలగు వ్యాధులు రాకుండా దోమల నియంత్రణ కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని తెలిపారు. నీటి నిల్వలపై క్రిమిసంహారక మందులు చల్లించాలని, నీటి గుంటలు పెద్దగా ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. చలి జ్వరం, నొప్పులు ఏమైనా వస్తే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందు నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ మాధురి, డీఎల్‌పీవో, ఉప జిల్లా వైదానయధికారులు డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ అనిలా, డాక్టర్ అరుణశ్రీ, డీఎస్‌వో నవీన్, సహాయ మలేరియా అధికారులు విజయేందర్, కుమారస్వామి, నర్సాపూర్, మెదక్, తూప్రాన్ రామాయంపేట మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

## బాలసదన్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్, జూలై 11, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని బాల సదన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలసదన్‌లో చిన్నారులకు ఏ విధమైన సదుపాయాలు అందుతున్నాయో న్యాయమూర్తి హన్మంతరావు ఆడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా బాల సదనంలో విద్యను అందుకుంటున్న విద్యార్థులతో న్యాయమూర్తి హన్మంతరావు పలు విషయాలపై ఆరా తీశారు. బాల సదన్‌లోని వంట గదిని, పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు, వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. కార్యక్రమంలో బాల సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

### టీడీపీ పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

#### - దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి ఇల్లెందుల రమేష్

**కొల్చారం, జూలై11 ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన బుధవారం ఎల్‌ఐజీ ఫంక్షన్ హాల్, భారతినగర్ డివిజన్, ఆర్‌సీ పురంలో ఉదయం 10.30 గంటలకు మెదక్ టీడీపీ పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారం, జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి ఇల్లెందుల రమేష్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని, కావున ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ కమిటీ నాయకులు, నియోజకవర్గ ఇంచార్జిలు, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ, మండల నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాపై టిపిసిసి అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ

## జిల్లా వ్యాప్తంగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

**వ్యవసాయ రంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాపై టి.పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు నిరసనలు వ్యక్తం చేసి ఆయన దిష్టిబొమ్మలను, ఫ్లెక్సీలను దహనం చేశారు.**

**సిద్దిపేటలో...**

రైతులకు 24 గంటల ఉచిత కరెంటును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రద్దుచేస్తామని టి.పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముమ్మాటికి రైతు ద్రోహి అని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయి రాం, బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల ఉచిత విద్యుత్‌ను రద్దు చేస్తామని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలోని హౌజింగ్ బోర్డు కమాన్ వద్ద ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఆయన ఫ్లెక్సీని దహనం చేసి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి పాలకులు వ్యవసాయం దండగ అంటే సిఎం కెసిఆర్ పండుగ చేశారని తెలిపారు. రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 24 గంటల ఉచిత కరెంటు సరఫరా రద్దు చేస్తామని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్, బిఆర్ఎస్‌వి నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, మెరుగు మహేష్, గుడాల శ్రీకాంత్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, చిప్ప ప్రభాకర్, మహిపాల్‌గౌడ్ పాల్గొన్నారు. అలాగే చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, నారాయణరావుపేట మండలాల్లో బిఆర్ఎస్ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు.

**చిన్నకోడూరులో...**

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తుంటే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం రైతుల అంటే కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చిన్నకోడూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పరకాల మల్లేశంగౌడ్, ములకల కనకరాజు, కాముని ఉమేష్‌చంద్ర, కుంటయ్య, నముండ్ల రామచంద్రం, తీపిరెడ్డి వెంకటరెడ్డి, గాజుల బాబు, పెండ్యాల బాలయ్య, కాల్వ ఎల్లయ్య, హరీష్, శ్రీకాంత్, దుర్గారెడ్డి, రవిగౌడ్, రియాజ్, రఘు పాల్గొన్నారు.



సిద్దిపేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు



చిన్నకోడూరులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను...

## రాహుల్‌పై అనర్హత మోడీ కుట్ర

### నేడు హైదరాబాద్‌లో పిసిసి నేతల మౌన దీక్ష

**మెదక్ మున్సిపాలిటీ, జూలై 11 ప్రభాతవార్త:** మోడీ ఫాసిస్టు విధానాల కుట్రలో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంట్ సభ్యుడిగా అనర్హత వేటు వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మెదక్‌లో మాట్లాడారు. రాహుల్ గాంధీపై భారతీయ జనతా పార్టీ కుట్రపూరితంగా అనేక నిందలు వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ విధానాలను ముందు నుండి గట్టిగా వ్యతిరేకించే వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనని ఆయన ప్రకటించారు. పెత్తందారీ వర్గాల, పెట్టుబడి వర్గాల కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేసినందుకే రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేశారని ఆయన పేర్కొన్నారు. అదానీకి అప్పనంగా వేలాది కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఉదారంగా అందిస్తుందని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్రం వద్ద ఇప్పటి వరకు సమాధానం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ ఆధ్వర్యంలో మౌన దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీక్షకు కాంగ్రెస్ కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శంకరంపేట మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, శేరిపల్లి ఎంపీటీసీ గుండా స్వామి, ఎంపీటీసీ ప్రసాద్, మదూరు గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేషన, శంకరంపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, మాలె యాదగిరి, మదూరు మాజీ సర్పంచి భూపాల్, మెదక్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, పాపన్నపేట మండల సీనియర్ నాయకులు భూమన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అప్సర్, హవేళిఘనపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, రామాయంపేట పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటేష్, మాజీ అధ్యక్షులు డాకి స్వామి, కాంగ్రెస్ నాయకులు చింతల స్వామి, దండు శివకుమార్, మెదక్ పట్టణ కౌన్సిలర్ లింగం, సీనియర్ నాయకులు దేవిప్రసాద్, కొండా సంజీవ్, మెదక్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్, రవితేజ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వినయ్‌పవార్



వినయ్‌పవార్‌కు అభినందిస్తున్న జాతీయ అధ్యక్షులు వెంకన్న

**జహీరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** గిరిజన సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వినయ్ పవార్ నియమితులయ్యారు. జహీరాబాద్‌కు చెందిన వినయ్ పవార్‌ను సోమవారం బిహెచ్‌ఈఎల్‌లో జరిగి రాష్ట్ర సమావేశంలో వినయ్ పవార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు వెంకన్న వినయ్ పవార్‌కు నియామక ఉత్తర్వులు అందచేసి అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాఘవన్, నాయకులు పీకల సురేష్ అఖిలేష్, జిల్లాలోని ఆయా మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

### సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

**గజ్వేల్, జూలై 11 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా గ్రామ పంచాయతీ కార్మికుల బతుకులు మారలేదని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో గత ఐదు రోజులుగా కార్మికులు చేపట్టిన సమ్మె 6వ రోజుకు చేరుకోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ఆరు రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కనీసవేతనాలు రూ.26వేలకు పెంచి అమలు చేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు కోసం చేస్తున్న సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. పెరుగుతున్న ధరలతో ప్రభుత్వం ఇచ్చే వేతనాలు సరిపోవడంలేదని, అనేక గ్రామాల్లో వేతనాలు కూడా అమలుచేయని పరిస్థితి ఉందన్నారు. 11వ పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం రూ.19,500 నిర్ణయించిందని వాటిని వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, వాటితోపాటు గుర్తింపుకార్డులు, డ్రెస్‌లు, సబ్బులు అందించాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు కల్పించాలని, అర్హులైన వారిని కారోబార్‌లుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ సిఐటియు నాయకులు మహాలక్ష్మి, ఎస్.మల్లయ్య, నాంపల్లి, తిరుపతి, పెంటవ్వ, బాలవ్వ, సత్తయ్య, మల్లేశం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆషాఢ బోనాలు

**పెద్దశంకరంపేట, జూలై 11 ప్రభాతవార్త:** ఆషాఢ మాసం పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో బోనాలు ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం భవాని మాత అమ్మవారికి ప్రియాంక కాలనీలో రేణుక ఎల్లమ్మ అమ్మవారికి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని భాజా భజంత్రీలతో, పోతరాజుల విన్యాసాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, అదేవిధంగా పాత గ్రామ పంచాయితీ వీధిలో మహిళలు బోనాలు ఎత్తుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి భవాని మాత అమ్మవారికి బోనాలు సమర్పించారు. కాగా ప్రియాకం కాలనీలో ఏర్పాటు చేసిన పోతరాజుల విన్యాసాలు అందిరినీ ఆకట్టుకున్నాయి. రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆలయ ధర్మకర్త విగ్రం వేణుగోపాల్‌గౌడ్ భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలలో ఆర్ఎన్. సంతోష్‌కుమార్, రామకృష్ణగౌడ్, సతీష్‌గౌడ్, మల్లేశం, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

**రూ.30లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ

దుండిగల్, జులై 11 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 21వ వార్డులోని వివిధ కాలనీలలో రూ.30లక్షలతో నూతనంగా చేపట్ట నున్న సిసిరోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళ వారం చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ శంకుస్థాపన చేశారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సి పాలిటీ పరిధి ఆయా వార్డుల్లో ప్రజావసరాలకు అనుగుణంగా మౌళికవసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అన్ని వార్డుల అభివృద్ధియే లక్ష్యం గా పనిచేస్తున్నామని, వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం వార్డులో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమ స్యలను స్వయంగా అడిగి తెలుసుకొని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, అనంతస్వామి, లక్ష్మీఆంజనేయులు, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు మనోజసుధాకర్, వార్డు అధ్యక్షులు రమేష్, నవీన్, మాజీ ఉపసర్పంచ్ అమర్, మాజీ వార్డు సభ్యులు విజయ్‌కుమూర్, బాలక్రిష్ణ, నాయకులు ఆంజనేయులు, హన్మంతరావు, ప్రేమ్‌కుమార్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలవుతున్నాయి

**మంత్రి తలసాని**



బోనాల వేడుకలకు చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిత్రంలో గజ్జెల నాగేశ్, లాస్య నందిత తదితరులు

కంటోన్మెంటోన్మెంట్, జూలై 11 ప్రభాతవార్త: ఆషాడమాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకునేందుకు, అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆర్థిక సహాయం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 211 దేవాలయాలకు రూ.56 లక్షల 13 వేల రూపాయల చెక్కులను మంత్రి తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మాజీ కార్పోరేటర్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణ, బిఆర్ఎస్ నేతలు పనస సంతోష్, దేవదాయ, ధర్మాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు మంజూరు చేయాలి



బాలానగర్ ఏఎస్ఓ నందినికి వినతి పత్రం అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జూలై11 ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని బాలానగర్‌లోని సహాయ పౌరసరఫరాల శాఖ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ మంగళవారం బీజేపి నాయకులతో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేస్తూ రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రారంభించాలని బాలానగర్ ఏఎస్ఓ నందినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 45వేల రేషన్ కార్డులు మంజూరు చేయించానని, గత 9ఏళ్లుగా పరిపాలన చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు మంజూరు చేయకపోవడమే కాకుండా సవరణలకు కూడా అవకాశం కల్పించడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బుచ్చిరెడ్డి, జేకేశేఖర్‌యాదవ్, శ్రీనివాస్, రఘుపతి, వెంకటరమణ, రవి, శేఖర్ ముదిరాజ్, సురేష్‌రెడ్డి, జగన్మోహన్‌రావు, సతీష్, పున్నారెడ్డి, రాజేశ్వర్‌రావు, దుర్యోధన్‌రావు, సుధ, అలివేలు, రాజిరెడ్డి, వెంకటేష్, భానుచందర్, సునీల్ పాటిల్, హనుమాన్ కచవా, లక్ష్మీనారాయణ, విజయ్‌గుప్త, నర్సింగరావు, మధుసూధన్, నరేష్‌గౌడ్, సందీప్, చిలుక, షాకీర్, శ్రీను, సంతోష్, శ్రీకాంత్, నర్సింహాచారి, రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మకాలపై ఫిర్యాదు



బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేష్‌కు వినతీ పత్రం అందజేస్తున్న బిజేపి హైదారాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు

యూసుఫ్‌గూడ, జూలై 11, ప్రభాతవార్త : నిషేదిత మాదకద్రవ్యాలు అక్రమ మద్యం అమ్మకాలపై బోరబండ పోలీస్‌స్టేషన్‌లో బిజేపి నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం బిజేపి హైదారాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎమ్ గౌతమ్‌రావు ఆధ్వర్యంలో బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిషేదిత మాదక ద్రవ్యాలు అక్రమ మద్యం(బెల్ట్‌షాప్) ద్వారా బోరబండ పరిసర ప్రాంతాలలో అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలంటూ సబ్ ఇన్స్‌పెక్టర్ మహేష్‌కి వినతీపత్రం అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ గౌతమ్‌రావు మాట్లాడుతూ బోరబండ పరిసర ప్రాంతాలలో ఎక్కడ పడితే అక్కడ మాదక ద్రవ్యాలతో పాటు అక్రమ మద్యం విచ్చల విడిగా పెరిగిపోయాయి. వీటి ద్వారా యువత, కుటుంబాలు నాశనం చేస్తున్నారని వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కుంభాల గంగరాజు, లంకల దీపక్‌రెడ్డి, కిలారి మనోహర్, ప్రేమ్‌కుమార్, కొలన్ సత్యనారాయణ, అట్లూరి రామకృష్ణ, బోరబండ డివిజన్ బిజేపి అధ్యక్షులు కొత్త వెంకటేష్, కీర్తిరెడ్డి, కాట్రాజ్ రాజ్‌కుమార్, గణేష్ గౌడ్, కుమార్‌నాయక్, రాజేందర్‌నాయక్, షర్మీల జాదవ్, కృష్ణమోహన్, పూజారి శరణ్‌రెడ్డి, మన్మదరావు, అనూప్‌కుమార్, మధు, బిందు, అనంతలక్ష్మీ, రతన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్ధమనోహారం నయనానందకరం శ్రీమయూరి నృత్యోత్సవం



నాట్యభారతి, నాట్యజ్యోతి పురస్కారగ్రహీతలతో వేదాంతం రాధేశ్యామ్, రామ్‌దాస్, రాగిణి తదితర అతిథులు

రవీంద్రభారతి, జూలై 11 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సేవాసంస్థ శ్రీ మయూరి నృత్యాలయ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో గురువందన నృత్యోత్సవం, ప్రముఖ నాట్యగురువు లకు నాట్యభారతి, నృత్యప్రదర్శనలు కావించిన వారి శిష్యులకు నాట్య జ్యోతి పురస్కారాల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగి చిన్నారి నాట్య కళాకారిణులు ప్రదర్శించిన పలు నృత్యాంశాలతో నృత్యప్రదర్శనలు మనోహరంగా, నయనానందకరం కావిస్తూ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొని మంత్రముగ్ధులను జేశాయి. నాట్యశ్రీ ఉదయశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డా. వేదాంతం రాధేశ్యామ్ నాట్యం మోక్ష సాధనమని, నృత్యం మానసిక ఉల్లాసాన్ని, వికాసాన్ని, శారీరక ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగిస్తాయని స్పష్టంచేస్తూ విశిష్ట అతిథులు హైదరాబాద్ అదనపు డిజిపి రామ్‌దాస్ తేజావత్, ప్రముఖ నటి రాగిణి, నిర్వాహకులు రామ్‌కుమార్, నందిత లక్ష్మి, శ్రీదేవి తదితరులతో కలిసి ప్రఖ్యాత నాట్యగురువులు సాయిమాధవి, విమల, సత్యనారాయణ, ఉదయశ్రీ, లలిత ధనలక్ష్మి, దీపిక, మధుబాబు, డా. ఎస్.పి.కృష్ణకుమారి, భానుప్రమీల, స్వప్న ప్రవీణ్, భవాని, మాధురి, ప్రశాంతి, అంజలిరెడ్డి, సాయిశిల్ప, మేఘన, శివాని, తేజశ్రీ, ప్రశాంత్, శృతి, స్వప్నలత, సవిత సత్కరించారు.

## ఫ్యూచర్ సర్వీస్ కార్యాలయంపై దాడి.. ఫర్నీచర్ ధ్వంసం

ఎల్.బి.నగర్, జులై 11 ప్రభాతవార్త : ఓ ప్రైవేట్ కార్యాలయంపై దాడి జరిగింది. దిల్‌సుక్‌నగర్ ఫ్యూచర్ సర్వీస్ కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన సంఘటన సరూర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దిల్‌సుక్‌నగర్‌లోని లింగాల కాంప్లెక్స్‌లో గత కొన్ని సంవత్సరాలుగా వివేక్‌కుమార్‌పాండే అనే వ్యక్తి ఫ్యూచర్ సర్వీసెస్ పేరుతో బిపిఒ, కాల్ సెంటర్, హెచ్‌ఆర్ సర్వీసెస్, నెట్వర్క్‌లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాడు. ఇదే కాంప్లెక్స్‌లోని మూడవ అంతస్తులో ఉండే ఇన్ఫినిట్ సొల్యూషన్ పేరుతో నిర్వహించే ఇనిస్ట్యూట్ ఓనర్ సన్నీ మంగళవారం మధ్యాహ్నం సమయంలో దాదాపు 25 మంది అనుచరులను తీసుకువచ్చి వివేక్‌కుమార్‌పాండే కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. దాడి జరుగుతున్న సమయంలో కార్యాలయంలో పని చేసే ఉద్యోగునిలు అడ్డుపడే ప్రయత్నం చేశారు. దీంతో వారిని నానా బూతులు తిట్టి బెదిరించారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను లాప్టాప్ ధ్వంసం చేశారు. దీంతో నిర్వాహకుడు వివేక్‌కుమార్‌పాండే సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జులై 11 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డుగా తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడం, విద్యుత్ లైన్ల మరమ్మత్తులలో భాగంగా దొమ్మరపోచంపల్లి, గాగిల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం(12-07-2023) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకట నలో పేర్కొన్నారు. 11కెవి గాగిల్లాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9గంల నుండి మధ్యాహ్నం 1గంల వరకు, 11కెవి సుందర ఆశ్రమం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 4గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు దుండిగల్, నాగలూర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని సమస్యను గుర్తించి వినియోగ దారులు తమతో సహాకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉండే నీటిని బోరు ద్వారా బయటకు తరలించాలి

ఎమ్మెల్యే మాధవరం



చికోటిగార్డెన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట జులై 11,ప్రభాతవార్త : లోతట్టు ప్రాంతాల్లో నిల్చి ఉండే వర్షపు నీటిని ఆ నీటిని అక్కడి నుంచి బోరు ద్వారా తరలించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ చికోటి గార్డెన్ లో ఎమ్మెల్యే స్థానిక కార్పోరేటర్ మహేశ్వరి తో కలిసి పర్య టించారు. ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యతోపాటు ఇతరత్రా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలంటూ ఎమ్మెల్యే అధికా రులను ఆదేశించారు. అలాగే నీరు నిల్చి ఉండే ప్రాంతాలను గుర్తించి నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మహే శ్వరి, డివిజన్ అధ్యక్షులు పొన్నబోయిన సురేష్ యాదవ్, బీ ఆర్ ఎస్ నాయకులు శ్రీహరి, నరేష్, మాణిక్ పాల్గొన్నారు.

## చదువుతో పాటు పోటీ పరీక్షలలో విద్యార్థులు విజయం సాధించాలి: మార్కెండేయ




హైదరాబాద్, జూలై 11 ప్రభాతవార్త : విద్యార్థులు చిన్నప్పటి నుంచి చదువుతో పాటు పోటీ పరీక్షలలో విజ యం సాధించేందుకు కృషి చేయాలని భాష్యం విద్యా సంస్థల జెడ్‌ఈఓ మార్కెండేయ అన్నారు. మంగళవారం హబ్సిగూడ భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో హరిహరా కళాభవన్‌లో నూతన విద్యార్థుల ఆహ్వాన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌ఈఓ మార్కెండే యతో పాటు, ప్రిన్సిపల్ దుర్గాదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, జానపద గేయాలు, సినిమా నృత్యాలు పలు అంశాలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులందరూ విద్యార్థులకు సత్ప్రవర్తన నైతిక విలువల గురించి బోదించారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సాహిస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలన్నారు. వారు అన్ని రంగాలలో రాణించాలన్నారు. వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

## ఉభయ తెలుగురాష్ట్రాల సొండి కులస్తులను జాబితాలో చేరుస్తాం

**ఓబిసి యువమోర్చ జాతీయాధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్**

నాంపల్లి, జూలై 11 ప్రభాతవార్త : ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సొండి కులస్తులు అన్యాయానికి గురై ఎన్నో సమస్యలు, ఆర్థిక దుస్థితితో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని అన్ని విధాలా ఆదుకోవడానికి ఈ నెల 20నుండి జరిగే పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ఓబిసి ఛైర్మన్, సంబంధిత అధికారులతో సమీక్షించి త్వరలో వీరిని కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చేందుకు తనవంతు పూర్తి కృషి, సహా యాన్ని అందిస్తానని పార్లమెంటు సభ్యుడు, ఓబిసి మోర్చా జాతీయాధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ భరోసానిచ్చారు. తెలం గాణ రాష్ట్ర సొండి కుల సంఘం అధ్యక్షుడు కదంబాల జీవన్‌రావు, ప్రధాన కార్యదర్శి రత్నాల మురళి, ఉపాధ్యక్షు డు జి.నాగరాజు, కోశాధికారి కదంబాల ధర్మరాజు, సహా కార్యదర్శి కె.సురేష్‌కుమార్‌లు కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సూచన మేరకు ఈరోజు డా. కె.లక్ష్మణ్‌ను కలిసి వినతిపత్రం అంద జేసి తమ పరిస్థితిని ఆయనకు విశదీకరించారు. వినతిపత్రాన్ని అందుకున్న డా. కె.లక్ష్మణ్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి సొండి కులస్తులు ఓబిసి జాబి తాలో చేర్చే విషయంలో ఇప్పటికే జరిగిన ఆలస్యం దృష్ట్యా సత్వరమే చొరవ తీసుకొంటానని హామీనిచ్చారని వారు పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ బంజారాలు

తార్నాక, జులై 11 ప్రభాతవార్త: బంజారాలపై కాంగ్రెస్ విధానాన్ని ప్రకటించాలని టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ముందు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రీనునాయ్, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటంతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ ఆదివాసి సీతక్కను సీఎం చేస్తానని ప్రకటించిన రేవంత్ రెడ్డి అధిక జనాబా ఉన్న తమ బంజారాలకు ఏమి పదవి ఇస్తారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కేవలం ఆదివాసీల ఓట్లకోసమే ఇలా ప్రకటన ఇచ్చినట్లు ఉందన్నారు. గిరిజనులపై రేవంత్ రెడ్డి వైకరి ఏమిటని ప్రశ్నించారు. ఆయన గిరిజనుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీనునాయక్ పేర్కొన్నారు. పోడుభూముల సమస్య, 10శాతం రిజర్వేషన్, తండాలను గూడాలు గ్రామపంచా యితీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, నవీన్ నాయక్, సంతోష్ నాయక్, కిరణ్‌నాయక్, భాగ్యనాయక్, వినయ్, తధితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ, నల్లపోచమ్మ అభివృద్ధికి కృషి చేస్తా

**నాగులూరి సాయిబాబా**



నాగులూరి సాయిబాబాను సన్మానిస్తున్న ఆలయ ప్రతినిధులు

సికింద్రాబాద్, జూలై 11 ప్రభాతవార్త : సీతాఫల్ మండి డివిజన్ మహ్మద్ గూడలోని ముత్యాలమ్మ, నల్లపోచమ్మ ఆలయ అభి వృద్ధికి తనవంతు ఆర్థిక సాయం అందిస్తానని నాగులూరి నర్సింహ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయ ఫౌండర్‌ట్రస్టీ నాగులూరి సాయిబాబా హామీ ఇచ్చారు. బస్తీవాసుల అభ్యర్థన మేరకు మంగళవారం ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహణలోపంతో పురాతనమైన ముత్యాలమ్మ ఆలయం శిథిలావస్థకు చేరుకుందని బస్తీవాసులు, పలువురు భక్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన నాగులూరి సాయిబాబా ఆలయ నిర్మాణం, అభివృద్ధికి తనవంతు ఆర్థికసాయం అందిస్తానని, ఈనెల 16వ తేదిన జరిగే బోనాల జాతర తర్వాత అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు నాగు లూరి సాయిబాబా స్పష్టం చేశారు. ఆలయ నిర్వాహకులు, బస్తీవాసులు ఆయ నకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యాక్ర మంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రకాశరావు, రవీందర్, రామ్‌చందర్, టి. కుమార్, నవీన్,, శాంతమ్మ, పోచమ్మ, రేణుకలతో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

### ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : కొంతం దీపిక



జిహెచ్ఎంసి కార్యాలయంలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, జూలై 11 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. బోనాల ఉత్సవా లను పురస్కరించుకొని సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని జిహెచ్ ఎంసి జోనల్ కార్యాల యం ప్రాంగణంలోని మహంకాళి దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ఈ సందర్భంగా భాగ్య నగర్ మున్సిపల్ జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ప్రకాశ్, యూనియన్ నాయకులు నర్సింగ్ రావ్, జహంగీర్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

కంటోన్మెంటోన్మెంట్, జూలై 11 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యా ర్థులు విద్యాపరంగా అభివృద్ధి చెందాలని, అటు వంటి వారికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని బృక్ బాండ్ కాలనీ అధ్యక్షురాలు సత్యవతి, కార్యదర్శి సుజాత, ప్రతినిధి ప్రియలు తెలిపారు. మంగళవారం పికెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు 5వ వార్డు బృక్ బాండ్ కాలనీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనురాధ, శారధ, సరస్వతీ, లక్ష్మి, కార్తీకేయ పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి : మన్నె క్రిషాంక్

తిరుమలగిరి, జూలై 11 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిషాంక్ అన్నారు. మంగళవారం తన జల్సాల కోసం ఆమెరికా పర్యటనకు వెళ్లి రైతులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌పై అనుచిత వాఖ్యలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై కంటోన్మెంట్ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిలో ఎల్ఐసి బిల్డింగ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నెక్రిషాంక్ ఆధ్వర యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను విద్యుత్ స్థంబానికి కట్టివేసి గుడ్లతో కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రిషాంక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసినసిన వాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నందు, ఈశ్వర్, సునీత, బి.రాజు, శ్రీను, ఎంపీ రాజు, గణేష్, సాయి, శేఖర్, మోనీ, రఘు, ఎం.నాగరాజు, కిట్టు, రాఖేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండగ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో బోనాల చెక్కులను అందచేస్తున్న దృశ్యం

గోషామహల్, జూలై 11 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేవి పండుగలని, వాటిని గొప్పగా జరుపు కోవాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధిశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం బొగ్గుల కుంటలోని దేవాదాయశాఖ కార్యాలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కింద గోషామహల్, మలక్‌పేట నియోజక వర్గాల పరిధిలోని 301 దేవాలయాలకు 89లక్షల 60వేలరూపాయల విలువైన చెక్కు లను పంపిణి చేశారు. ఈ సంవత్సరం దేవాలయాలకు ఆర్థిక సహా యం కింద 15కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.రాజాసింగ్, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ మాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, రాకేష్ జైస్వాల్, డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా, గోషామహల్ నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్, మాజీ కార్పొరేట ర్లు పి.మమ తసంతోష్‌గుప్త, పరమేశ్వరిసింగ్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లపోచమ్మ-మహంకాళి దేవాలయాల బోనాల ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ**

**మెహిదీపట్నం..** కార్వాన్ సబ్జిమండి నల్లపోచమ్మ-మహంకాళి ఉమ్మ డి దేవాలయాల బోనాల ఉత్సవాల బ్రోచర్‌ను మంగళ వారం పశుసంవర్థశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను ప్రజలందరు గొప్పగా జరుపుకోవాలన్నారు. ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుడగా ప్రకటించడంతో పాటు ఉత్సవాల నిర్వహణ కోసం అర్థిక సహాయం కూడా అందజేస్తుందన్నారు. ఈ సంవత్సరం ఆర్థిక సహాయం ముందుగానే ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ప్యాట నందకిషోర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యాదర్శి కుడుముల రాకేష్, కోశాదికారి కట్ట శ్రీనివాస్, సలహాదారులు కట్ట రాజయ్యా, కట్ట శివరాజ్, కట్ట శ్రీనివాస్, సలహాదారులు కట్ట రాజయ్యా, కట్ట శివరాజ్, సేనాపతి చంద్రశేఖర్, జలగరి వేణు, గుడుమని అశోక్ కుమార్, బుర్రా వేణుకుమార్, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యాం సుందర్ దేవాలయ కమిటీ సభ్యులు మామిడి మల్లేశ్, చింత జయరామ్, కట్ట స్వామి, చాట్ల బాబూరావు, సేనాపతి మన్మథుడు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మంగళ్‌హాట్ డివిజన్ కో ఆర్డినేటర్‌గా జి.శ్రీనివాస్‌యాదవ్




అఫ్జల్‌గంజ్, జూలై 11 ప్రభాతవార్త: బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గోషామహల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండాను ఎగుర వేస్తామని ఇన్‌చార్జ్ నందకిషోర్ వ్యాస్(బిలాల్)ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళ్‌హాట్ డివిజన్ బిఆర్ఎస్ కో ఆర్డినేటర్‌గా జి. శ్రీనివాస్‌యాదవ్‌ను గోషామమహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ బిలాల్ నియమించారు. నందకిషోర్‌వ్యాస్ చేతుల మీదుగా జి.శ్రీనివాస్‌యాదవ్ నియామక ఉత్తర్వులను అందుకున్నారు. శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రెండు సార్లు శాసనసభ్యులుగాటి.రాజాసింగ్‌ను ప్రజలు గెలిపిస్తే అభివృద్దిలో వెనుకంజ వేసినట్లు ఆరోపించారు. తనపై నమ్మకంతో మంగళ్‌హాట్ డివిజన్ కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసిపూర్తి సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఈపిఉఎఫ్ అమలుపై హార్షం వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాలు



ఈపిఎఫ్ ఆర్డర్ కాపిని ఉద్యోగ సంఘాల నేతలకు ఇస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, జులై 11 ప్రభాతవార్త: ఓ.యూ టైం స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఈపిఉఎఫ్ అమలు చేయడం పట్ల ఉద్యోగ సంఘాలు హార్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు ఈపిఎఫ్ అమలు చేస్తున్నట్లు ఆర్డర్ కాపిని ఉద్యోగ సంఘాల నేతలకు వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్, శివశంకర్, నాగరాజారావు, విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదిరిచూస్తున్న ఈపిఎఫ్ అమలు చేసి వైస్ చాన్సలర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ సంద ర్భంగా వారు వైస్ చాన్సలర్‌కు వారు కృతజ్ఞతలు చెప్పారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: బొట్టు విష్ణు

మూసాపేట, జులై 11, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపు మేరకు వ్యవసాయానికి 24గంటలు ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలతో, పార్టీ శ్రేణులతో కలిసి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగ అధ్యక్షులు, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొట్టు విష్ణు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించని కాంగ్రెస్ పార్టీ నాయకులు కెసిఆర్ పాలనలో రైతులకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలా లను అధికారంలోకి వస్తే అందకుం డా చేస్తామంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాడు తెలంగాణ ఉద్యమంపై తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్‌రెడ్డి నేడు పచ్చబడ్డ తెలంగాణను చూసి విషం చిమ్ముతున్నాడని అన్నారు. తెలంగాణ సమా జంపై పగబట్టి విపక్ష చూపుతున్న కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ అధ్యక్షుడికి రాబోయే ఎన్నికల్లో రైతులే కరెంట్ షాక్ ఇస్తారని పేర్కొ న్నారు. మొన్న ధరణి వదన్నారు. నేడు ఉచిత విద్యుత్ వద్దంటు న్నారు. రేపు రైతబంధు, రైతుభీమా వద్దంటారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర రైతులు, ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణ రైతాం గానికి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### బధిరులు, దివ్యాంగుల సమస్యలపై చలో బస్‌భవన్

చిక్కడపల్లి, జూలై 11 ప్రభాతవార్త: బధిరులు, దివ్యాంగులకు 70శాతంపైగా సదరం సర్టిఫికేట్లున్నవారికి ఆర్టీసి బస్సులో 50 శాతం రాయితీ కల్పించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్డీ) రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 13న 'ఛలో బస్‌భవన్' ఆందోళన కార్యక్రమంలో భాగంగా 'మహాధర్నా' చేపట్టబోతున్నామ న్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతిని ధులు ఎస్.ఎ. ఉద్దీను, గౌస్‌పీర్, సర్వద్దీన్, శాముల్లా, సత్యం పాల్గొన్నారు. సిటీ బస్సులో కూడా ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని, 4శాతం రిజర్వేషన్ ఉద్యోగాలు ఇవ్వాలంటూ మరో 10 డిమాండ్లతో కూడిన సమస్యలపై ఆర్టీసి సంస్థ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలను సమర్పిస్తామన్నారు.

### నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, జులై 11 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మధ్య ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తుండడం వలన ఈ రోజు ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం 12:30.గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని నార్సింగి ఏఈ సందీప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33.కేవీ సిబిఐటి ఫీడర్, కోకాపేట్ ఎస్ఎస్, 11.కేవీ బృందావన్ ఫీడర్, 11.కేవీ ఓషియన్‌పార్క్, 11.కేవీ గుంచాహిల్స్ ఫీడర్, కోకాపేట్ నరగామం, గోల్డెన్‌మైల్, బాబుఖాన్, జిఎఆర్, ప్రిస్టేజ్ విల్లాస్, 250.యార్డ్స్, అక్షయపాత్ర, ఫైప్‌లైన్ రోడ్డు, శాంతినగర్, మగధ విలేజ్ ప్రాంతాలలో కరెంటు కోత ఉంటుందని తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఏఈ కోరారు.

# యాదవ జాతిని చైతన్యం చేసి ఒక తాటిపైకి తెద్దాం

## అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీహరియాదవ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** యాదవ జాతిని చైతన్యం చేయడంతోపాటు ఐక మత్యంతో అందరినీ ఒకే తాటిపైకి తీసురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ పిలుపునిచ్చారు. టి.జిల్లా యాదవ విద్యా వంతులవేదిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లా డుతూ సకల సామాజిక రంగాలతోపాటు విద్యాభి వృద్ధి,జాతి సర్వతోమేఖాభివృద్ధి, సంక్షేమం కోసం నూతన కమిటీ పాటుపడాలన్నారు. రాష్ట్ర,జిల్లా నాయకత్వం తీసుకునే అన్ని కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో విద్యలో ప్రతిభ ను కనబరుస్తున్న విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను సత్కరించడం జరుగుతుందన్నారు. టి.జిల్లా యాదవ విద్యావంతుల వేదికను ఇతరులు అదర్శంగా తీసుకునేలా పనిచేయాలన్నారు. విద్యా, రాజకీయ రంగాలలో మరింత ముందుకు పోవడా నికి అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు.

**టి.యాదవ విద్యావంతులవేదిక జిల్లా నూతన కార్యవర్గం**

తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక జిల్లా నూతన కార్యవర్గాన్ని అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ నాయకత్వంలో జిల్లా శాఖ అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకటయాదవ్ సూచనల మేరకు ఎన్ను కున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా గొర్రె మల్లికార్జున్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఉండ్రాళ్ల రాజేశం యాదవ్, ఉపాధ్యక్షులుగా కల్లూరి నర్సింలు యాదవ్, పంజా రాజమౌళి యాదవ్, సహాయ కార్యదర్శిగా బత్తుల రాములుయాదవ్, కోశాధికారిగా లైబ్రేరియన్ రాజుయాదవ్‌ను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో నూకల చంద్రశేఖర్ యాదవ్, బొల్లు తిరుపతియాదవ్, కాటుక నర్సింలుయాదవ్, సందెబోయిన నాగరాజు యాదవ్, రాములు యాదవ్, శ్రీశైలం యాదవ్, పయ్యావుల ఎల్లం యాదవ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న యాదవ విద్యావంతల వేదిక నాయకులు




విద్యార్థులను సన్మానిస్తున్న ఏసిపి రమేష్ తదితరులు

### క్విజ్ పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

**మర్కుక్, జూలై 11 (ప్రభాతవార్త):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన మర్కుక్ మండలం పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాగచైతన్యరెడ్డి, కీర్తనలను గజ్వేల్ ఏసిపి మడత రమేష్ అభినందించారు.మంగళవారం పాఠశాలలో ఏసిపి రమేష్ విద్యార్థు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్విజ్ పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయి లో ప్రథమ బహుమతి సాధించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు సుగుణాకర్, ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, వార్డుసభ్యులు శ్రీకాంత్, కుమార్, కనకయ్యగౌడ్, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పారిశుధ్య కార్మికుల సమ్మెకు బిఎస్పీ మద్దతు



కార్మికులతో కలిసి ఎంపిటకు వినతిపత్రం అందజేస్తున్న బిఎస్పీ నేతలు

**మర్కుక్, జూలై 11 (ప్రభాతవార్త):** పారిశుధ్య కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధికసమ్మెకు మంగళవారం బిఎస్పీ నేతలు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలిసి ఎంపిఓ రాజలింగంకు బిఎస్పీ నేతలు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను సిఎం కెసిఆర్ వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికులతో కలిసి బిఎస్పీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్మి కుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారికి తోడ్పాటు నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి మొండి కరుణాకర్, మండల అధ్యక్షుడు ఈసుకంటి బాబు, బివిఎఫ్ శరదని శ్రీశైలం, రాజంగారి భాను, శరదని రాము, కొండనోళ్ళ వంశీ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నేత వ్యాఖ్యలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళన

#### ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, జూలై 11, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ పార్టీ నేత వ్యాఖ్యలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలను చేపట్టి వారికి గుణపాఠం చెప్పాలని నిర్ణయించిందని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ పిలుపుమేరకు తెలంగాణ ప్రాంతంలోని రైతాంగం ఆగస్టు 11న గ్రామస్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడుతూ 12న మండల కేంద్రాల్లో 13న ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి కాం గ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్గం చేస్తూ శవయాత్రలను నిర్వహించాలని కెటిఆర్ పిలుపుమేరకు తెలంగాణ రైతాంగం మూకుమ్మడిగా నిరసన కార్యక్రమాల్లో పాలుపంచుకుని తమసత్తాను తెలియచేయాలని సతీష్‌కుమార్ పిలుపుని చ్చారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ తీరును రైతాంగం పట్ల ఉన్న వారికి ఉన్న వివక్షను బహిర్గతం చేయాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.

### రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

**నంగునూర్, జూలై 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటిసి తడగిసిన ఉమా, మాజీ ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, బిఆర్ఎస్ మం డల పార్టీ అధ్యక్షులు లింగంగౌడ్, పిఎసిఎస్ చైర్మన్‌లు కోల రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాలమా కుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో పిఎసిఎస్‌లో వారు విలేక రులతో మాట్లాడారు. గతంలో ఓటుకు నోటు కేసులు అరెస్టు అయిన రేవంత్‌రెడ్డి ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ వద్దంటూ రైతు వ్యతిరేక విధానాలను అనుసరించడం అవివేకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ వద్దనడం విడ్డూరంగా ఉందన్నారు. మరోసారి రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టింద న్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు కరెంటు సరఫరా చేయకుండా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సంగు పురేందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, ఎటి పరమేశ్వర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

#### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గురవయ్యగౌడ్



పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొమురవెల్లి, జూలై 11, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగే గురవయ్యాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. బిఆర్ఎస్ సర్కారు ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులకు తీరని మోసం చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను క్రమబద్దీకరణ చేయడంతో పాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రేజరిల ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. కారి ్మకులు, సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా గ్యారంటీ గుర్తింపు కార్డులను కార్మికులకు అందించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగపల్లి శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, పోతుగంటి రవి, మల్లం బాలయ్య, గీస లింగం, దండాల దయాకర్‌రెడ్డి, ఏర్పుల రాజు, గుండా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రిపుల్ ఐటికి ఎంపికైన గజ్వేల్ విద్యార్థిని

**గజ్వేల్ టౌన్, జూలై 11 ప్రభాతవార్త :** గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఉంటూ పదవ తరగతి చదివిన విద్యార్థిని జాహ్నవి 9.7 జిపిఏ సాధించి బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి మురళి, వసతిగృహ అధికారి లక్ష్మి తెలి పారు. ఈ సందర్భంగా విద్యార్థిని జాహ్నవిని వారు అభినందించారు.

### జిఓ 8 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికులకు జూన్ 20 నుండి మెనూకు కొత్త బడ్జెట్‌ను కేటాయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఎంఈఓ కార్యాలయం ముందు రెండవ రోజు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా జిఓ నెంబర్ 8 ప్రకారం కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు గుడ్లను అందించడానికి అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించ వద్దన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని కోరారు. అక్రమ తొలగింపులను అరికట్టాలని, రాజకీయ వేదింపులను ఆపాలని, ప్రమాద బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 12న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొమ్ము నర్సింలు, బుడిగె నర్సింలు, అంజనేయులు, మల్లేశం, పంజా శ్రీనివాస్, బాల్‌నర్సయ్య, బైరెడ్డి లీల, రేణుక, మల్లవ్వ, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

### రైతు బీమాకు దరఖాస్తుల స్వీకరణ

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** రైతు బీమా పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎఓ ప్రియదర్శిని మంగళవారం తెలిపారు. జూన్ 18, 2023 వరకు పట్టా పాస్ బుక్‌లు వచ్చి ఇప్పటి వరకు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలవారు మాత్రమే దరఖాస్తు చేసుకొవడానికి అర్హులన్నారు. ఆగస్టు 8 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇది వరకు దరఖాస్తు చేసుకున్న వారు ఎవైన మార్పులు చేయలనుకుంటే సంబంధిత ఎఈఓను సంప్రదించాలని తెలిపారు. బ్యాంకు పాస్ బుక్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా ఫారమ్‌ను జత చేసి పట్టా పాస్ బుక్ ఉన్న వారే ఎఈఓను కలిసి అందజేయాలని సూచించారు.

### విద్యార్థులకు అందని నోట్‌బుక్‌లు, డ్రెస్సులు




మాట్లాడుతున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు నేటికీ నోట్ బుక్‌లు, డ్రెస్‌లు, షూలు పంపిణీచేయలేదని తక్షణమే పంపిణీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచిపోతున్న విద్యార్థులకు నోట్ బుక్‌లు, దుస్తులు, షూ అందించ లేదన్నారు. అధికారులు సైతం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే విద్యార్థులకు నోట్‌బుక్‌లు, దుస్తులు, షూలు పంపిణీ చేయాలని లేనియెడల అందోళనలు చేస్తామన్నారు.కార్యక్రమంలో సంగెం మధు, రామగళ్ల నరేష్, చిట్యాల శేఖర్, కార్తిక్, సుమన్, పవన్, నితిన్ పాల్గొన్నారు.

### ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిరంతరం విద్యుత్‌ను అంతరాయం లేకుండా వివిధ స్థాయిలో కష్టపడి ప్రజలకు సేవలు అందిస్తున్న విద్యుత్ అధికారులకు సకాలంలో వేతనాలు అందించకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ప్రతి నెల 1వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి, టిఎస్ యుఈఈయు–సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి రవికుమార్‌లు డిమాండ్ చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ అధ్వర్యంలో ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిద్దిపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీలోపు వేతనాలు చెల్లించకుంటే పెద్ద యెత్తున అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో అశోక్, నాగేందర్‌రెడ్డి, గౌటె భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసీతారాములను దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

**జగదేవ్‌పూర్, జూలై 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఇటీవల నూతన విగ్రహ ప్రతిష్ట చేయగా మంగళవారం మండల పూజ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి పాల్గొని శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్సీకి ఆలయ పూజారులు, స్థానిక సర్పంచ్ దుబ్బాక కుమార్ స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామునిబండ ఆలయం పురాతనమైనదని, కోరిన కోరికలు ఇట్టే తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పిఆర్‌టియు సంఘం అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, పత్రికా సంపాదక వర్గ సభ్యుడు ఊడెం జైపాల్‌రెడ్డి, కొండపాక మండల పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహ్మారెడ్డి, అర్చకులు వెంకటరమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

### ప్రజా సంఘాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి

**జగదేవ్‌పూర్, జూలై 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల దళితులపై కుల వివక్ష చూపిస్తున్నారని ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించి తిమ్మాపూర్ దళితులకు అండగా నిలువడంతో కొందరు వ్యక్తులు ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ సంఘాలు డబ్బులు తీసుకొని దళితులను ఆగం చేస్తున్నారని సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ సంఘాల నాయకులు మంగళవారం జగదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శాంతియుత వాతావరణం కొరకు ప్రజా సంఘాలు అయిన మేము వివిధ కులసంఘాలతో కలిసి గ్రామంలో శాంతియుత చర్చలు జరిపి గ్రామంలో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేస్తున్న తమ సంఘాలపై బురద జల్లడం మంచిపద్దతి కాదని, సోషల్ మీడియా ఆధారంగా ప్రజా సంఘాలను ఎలాంటి ఆధారాలు లేకుండా కించపర్చడం సబబుకాదని, సోషల్ మీడియాలో పోస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ నాయకులు మరాటి కృష్ణమూర్తి, పోసాన్‌పల్లి రాజు, బాబా, అరుణ్‌కుమార్, సురేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జూలై 11, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు కరెంటు కోతలు లేకుండా 24 గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తూ రైతుల అర్థికాభివృద్ధికి కృషి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు కరెంటు కోసం అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, తిరుపతి, రాజయ్య, శ్రీనివాస్, మోహన్, శేఖర్ బాబు, రాజు, బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్మికుల సమ్మె చట్టబద్ధమైనదే




ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె చట్టబద్దమైన సమ్మె అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 6వ రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని బిజెఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం కార్మికులను బెది రింపులకు గురి చేసి సమ్మెను విచ్చిన్నం చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వమే వెంటనే పరి ష్కరించాలని సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల యూనియన్ జెఎసి నాయకులు తునికి మహేష్, రాయనర్సు, లక్ష్మీ, రాజవ్వ పాల్గొన్నారు.

### సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**కోహెడ, జూలై 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోహెడ గ్రామానికి చెందిన 5 గురు లబ్దిదారులకు సిఎం కెసిఆర్ సహాయ నిధి నుంచి హుసా ్నబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రత్యేక చొరవతో చెక్కులు వచ్చినట్లు పిఎసిఎస్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దాసరి సాయితేజ రూ.16,000. దానబోయిన పద్మకు రూ.14,000, కందాల కలకు రూ.20,000 గోవిందు చంద్రకళకు రూ.30,000 ఒరుగల రేణుకకు రూ.31,000ల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జగన్‌రెడ్డి, గాజుల రమేష్, పరుశరాములుగౌడ్, బండ వెంకటస్వామి, జాలిగాం శంకర్, బబ్బురు శ్రీనివాస్, ఉల్లెంగుల లింగాచారి, బండ లక్ష్మణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు బొమ్మ శ్రీరాం

### పంచాయతి కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలి

#### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి

**హుస్నాబాద్ రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులను తక్షణమే ప్రభుత్వం వారిని మల్టీపర్పస్ వర్కర్స్‌గా రద్దుచేస్తూ శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించి ఉద్యోగభద్రతను కల్పించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి,వైఎస్సార్ సిపి ఇంచార్జి అయిలేని మల్లిఖర్జునరెడ్డిలు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హుస్నాబాద్,అక్కన్నపేట,కోహెడ మండలాలకు చెందిన కార్మికులు ర్యాలీ నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు.చాలీచాలని జీతాలతో వెట్టిచారికి చేస్తున్న పంచాయితీ కార్మికుల జీవనం దుర్భరమని ఆవేదన వ్యక్తం చేశారు.పనికి తగిన వేతనం ఇవ్వాలని శ్రీరాంచక్రవర్తి డిమాండ్ చేస్తూ వారికి ప్రస్తుతం ఇస్తున్న 8500రూపాయల స్థానంలో 19500రూపాయల వేతనాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన పోరాటానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇస్తూ తమ పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వారిక భరోసా ఇచ్చారు.

### రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**మర్కుక్, జూలై 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి, దామర కుంట, మర్కుక్ రైతు వేదికలలో 2023 సంవత్సరానికి గానూ రైతు బీమా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి సూచిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బీమా పథకంలో కొత్తగా పట్టాదారు పాస్‌బుక్కులు వచ్చిన వారు, రైతు బీమా గతంలో లేనివారు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు గల పట్టాదారులు రైతు బీమా నమోదు చేసుకోవాలన్నారు. రైతు బీమాకు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, నామినీ ఆధర్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్కు జిరాక్సులతో జతపరిచి రైతువేదికలో ఇవ్వాలని తెలిపారు. రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం కూడా లేదని, దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించి ప్రమాదవశాత్తు కానీ, సాధారణ మరణం పొందిన రైతులకు రూ.5 లక్షల బీమాను అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రజినికాంత్, విష్ణువర్థన్, అశ్విని, రైతులు పాల్గొన్నారు.

### అగస్టు 5లోగా రైతు బీమాకు...

**మిరుదొడ్డి, జూలై 11, ప్రభాతవార్త :** 2023 జూన్ 18లోపు పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతి ఒక్క రైతు రైతు బీమా పథకంకు అగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బోనాల మల్లేశం తెలిపారు. మంగళవారం అయన విలేకరులతో మాట్లాడారు. రైతు బీమా పథకం కోసం కొత్త పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు దరఖాస్తు ఫారంతో పట్టా పాస్ బుక్,అధార్ కార్డు, నామిని అధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి రైతు వేదికలో సంబంధిత ఎఈఓలకు అందజేయాలన్నారు. రైతు బీమాకు 18 నుంచి 59 సంవత్సరాలోపు వారు అర్హులు అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### రైతులు రైతు బీమాకు..

**వర్గల్, జూలై 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శేషశయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు బీమా చేసుకోవాలని సూచించారు. బీమా నమోదు కోసం పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు దరఖాస్తు ఫారంను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారికి అందజేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5 చివరి తేదీ అని రైతులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### రుద్రారంలో ఉచిత వైద్య శిబిరం

**మిరుదొడ్డి, జూలై 11, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి అధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లన్నగారి శాంతమ్మ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బిక్షపతి, అసుపత్రి వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు రీడింగ్ కార్నర్ అవసరం : జడ్‌పిటిసి




రీడింగ్ కార్నర్‌ను పరిశీలిస్తున్న జెడ్‌పిటిసి బాలమల్లు యాదవ్

**వర్గల్, జూలై 11 (ప్రభాతవార్త):** పాఠశాలల్లోని విద్యార్థులకు రీడింగ్ కార్నర్ అవసరమని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యార్థులను మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి పఠనోత్సవం, గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థులకు రీడింగ్ కార్నర్ నిర్వహించాలని కోరారు. పాఠశాల లో విద్యార్థులచే చదివించి ఉపాధ్యాయులు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాన్ని చూసి ప్రశంసించారు. ప్రతి ఒక్క విద్యార్థి ధారాళంగా చదవడం, వ్రాయడం అవసరమని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి వారి అకౌంట్‌లో జామ చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాటికి వారు చేపట్టిన సమ్మె 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం నుండి కొండపాక అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహనికి వినతి పత్రం అందించారు. అనంతరం బాల్‌నర్సయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మి కులు సీఎం కేసీఆర్ పాలనలో వెట్టి చాకిరికి గురి అవుతున్నరన్నారు. కార్మకులుగా పని చేస్తున్నవారు అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల వారే ఉన్నా రని వాపోయారు. ప్రభుత్వం వెంటనే వీరికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా నెలకు రూ॥ 19 వేల వేతనం చెల్లించాల న్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని కోరారు. కార్మికులు సమస్య లు పరిష్కరమయ్యే వరకు సమ్మెను కొనసాగించాలని ఎవరి బెదిరింపులకు, బుజ్జగింపులకు లొంగిపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మార్కుక్ పోశయ్య, అరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్, సాయి కుమార్, రవి, నవీన్, గోపాల్, లచ్చవ్వ, లక్ష్మణ్, శ్రీధర్, విజయ్, రాజు పాల్గొన్నారు.

### రైతులు పంట వివరాలు నమోదు చేయించుకోవాలి

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** రైతులు పంట నమోదు వివరాలను తప్పని సరిగా చేయించుకోవాలని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బాబు నాయక్ తెలిపారు. మంగళవారం ఎఓ ప్రియదర్శినితో కలిసి కుకునూరుపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న పంట నమోదు వివరాలను పరిశీలించారు. రైతులు గుంట సాగు భూమిని కూడా వదలకుండా వివరాలను ఎఈఓ రజిత దగ్గర నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు వివరాలు సక్రమంగా ఉంటే పంటలు విక్రయించే సమయంలో ఇబ్బందులు తప్పుతాయన్నారు. ప్రతి రైతు తమ పంట వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎఈఓకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు.



న్యాల్‌కల్ పిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## మండలంలో ప్రపంచ జనాభా దినోత్సవం

**న్యాల్‌కల్, జూలై 11, ప్రభాతవార్త:** ప్రపంచ జనాబా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం న్యాల్‌కల్‌తోపాటు మిర్జాపూర్(బి)లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాల్‌కల్ పిహెచ్‌సి డాక్టర్ గణపతిరావు మాట్లాడుతూ చిన్న కుటుంబం చింత లేని కుటుంబమన్నారు. అంతకుముందు న్యాల్‌కల్‌లోని పిహెచ్‌సి నుంచి వైద్య సిబ్బందితోపాటు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల బాలికలతో పురవీధులగుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ పిహెచ్‌సి డాక్టర్ గణపతిరావు, సూపర్‌వైజర్ మార్త, హెల్త్‌అసిస్టెంట్ గోపిరాజ్, స్టాఫ్ నర్స్ సుజాత, లక్ష్మి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటి విద్యార్థులకు సన్మానం



ట్రిబుల్ ఐటికి ఎంపికైన వసతి గృహం విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**మనూర్, జూలై 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుని ట్రిబుల్ ఐటికి ఎంపికైన ఐదుగురు వసతి గృహం విద్యార్థులు మఠం శివకుమార్, మోహన్, నరసింహారెడ్డి, జాన్ మైత్రి, శివకుమార్‌లను మంగళవారం ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని స్థానిక సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అఖిలేష్‌రెడ్డి విద్యార్థులకు శాలువాలతో సన్మానించి మెమోంటోలు అందించి అభిందించడంతో పాటు వసతి గృహం వార్డెన్ రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను వసతి గృహం వార్డెన్ రాజిరెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్



విద్యార్థులను పాఠశాలలో చేర్పిస్తున్న ఎంఈఓ దశరథ్ ఉపాధ్యాయులు

**మునిపల్లి, జూలై 11, ప్రభాతవార్త:** గ్రంథాలయ వారోత్సవాలను సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో విద్యను అందుకుంటున్న ఇద్దరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. మండలంలోని బుసరెడ్డిపల్లి యుపిఎస్‌లో ఎంఈఓ దశరథ్ ధరఖాస్తులు అందించి చేర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణకుమార్, నోడల్ అధికారి కృష్ణయ్య, ఉపాధ్యాయులు రామకృష్ణ, శశికళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి కృష్ణయ్య పాఠశాల పరిసరాలను పరిశీలించారు. 6, 7వ తరగతి విద్యార్థులకు గ్రంథాలయ పఠనం చేయించారు. పాఠశాల ఉపాధ్యాయులను నోడల్ అధికారి అభినందించారు.

## వైభవోపేతంగా దుర్గామాత బోనాల ఉత్సవాలు



దుర్గామాత బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

**సదాశివపేట, జూలై 11, ప్రభాతవార్త:** దప్పు వాయిద్యాల మధ్య, శివసత్తుల పూనకాల నడుమ, పోతురాజుల విన్యాసాలు సందడితో మంగళవారం పట్టణంలోని పాతకేరి, గురునగర్ కాలనీలో భోనాల ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. కౌన్సిలర్ సాతాని లలిత శ్రీశైలం, పెద్ద గౌడ్, గౌడ సంఘం బాధ్యులు సిహెచ్ శ్రీనివాస్‌గౌడ్, రజక కేరి పెద్దమ్మ గుడి కుల స్థుల ఆధ్వర్యంలో భోనాల ఉత్సవాలు వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంరద్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఆశాడ మాసంలో పట్టణంలో ఆయా ఆలయాల వద్ద భోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రజలు ప్రశాంతంగా భక్తి శ్రద్దలతో ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రజక కేరి పెద్దమ్మ ఆలయ భోనాల ఉత్సవాల్లో జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గౌడ సంఘం ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి(జగ్గారెడ్డి) పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పురపాలక సంఘం వైస్‌చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, పులిమామిడి రాజు, ఆకుల శివకుమార్, రవికుమార్, వీరేశం, చీల మల్లన్న, పద్మశాలి సంఘం బాధ్యులు మల్లేశం, పప్పీ, నాని, పోము, జితేందర్, గౌడ సంఘం బాధ్యులు సిహెచ్ శ్రీనివాస్‌గౌడ్, పెద్ద గౌడ్, కృష్ణగౌడ్, రఘు గౌడ్, నర్సింలు గౌడ్, శంకర్ గౌడ్, శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కందిలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**-పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే**

**కంది, జూలై 11, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మంగళవారం సిసి రోడ్డు నిర్మాణానికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర చేనేత కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సంరద్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ 65 లక్షల రూపాయల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం పాలన చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విమల వీరేశం, ఉప సర్పంచ్ ఖాజా ఖురేషి, జడ్పిటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సరళ, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**-తపస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి**

**జహీరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2004 సంవత్సరానికి ముందు ఉద్యోగ నోటిఫికేషన్‌తో ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులు, ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ జిల్లా అధ్యక్షులు దాత్తాత్రి డిమాండ్ చేశారు. మంగళవారం దత్తాత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచించినప్పటికి తెలంగాణ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. దేశంలోని చాలా రాష్ట్రాలు ఈ ఉగ్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం సైతం డిఎస్‌సి 2003 ఉపాధ్యాయులు, ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జహీరాబాద్ మండల అధ్యక్షులు శ్రీపాల్, కోశాధికారి రమేష్, ఉపాధ్యాయులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో టిఎస్‌టిపిసి చైర్మన్ భిక్షపతి పూజలు

**అల్లాదుర్గం, జూలై 11 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం టీఎస్‌టీపీసీ చైర్మన్‌గా ఎన్నికైన మఠం భిక్షపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు భిక్షపతిని ఘనంగా శాలువాతో సన్మానించారు. అందోల్ నియోజకవర్గం నుండి చైర్మన్‌గా ఎన్నికైన భిక్షపతిని పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎస్ టీపీసీ చైర్మన్ మఠం భిక్షపతి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం నుండి పార్టీ పటిష్టత కోసం తాను చేసిన సేవలను గుర్తించి అధిష్టానం తనకు ఈ పదవి ఇవ్వడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అందోల్ నియోజకవర్గంలోని వట్‌పల్లి మండలం అరివెల్లి గ్రామం నుండి తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన బీఆర్‌ఎస్ పార్టీకి తాను ఎళ్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. కార్యకర్తలు, ప్రజల సహకారంతో బీఆర్‌ఎస్ పార్టీ పటిష్టానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ల సహకారంతో తనను టీఎస్‌టీపీసీ చైర్మన్‌గా నియమించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

తన ఎన్నిక పట్ల అందోల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దశరథ్, ముదిరాజ్ సంఘం నాయకులు అరిగె నర్సింలు, బుచ్చయ్య, నారాయణ, సంతోష్, ఆలయ పూజారి శిలాంకోట ప్రవీణ్ శర్మ, కల్వట్ట ప్రవీణ్ పాల్గొన్నారు.



టీఎస్‌టీపీసీ చైర్మన్‌గా ఎన్నికైన భిక్షపతిని సన్మానిస్తున్న దృశ్యం



అతిథి గహాన్ని జిహెచ్‌ఎంసికి అప్పగిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## జిహెచ్‌ఎంసికి అతిథి గృహం అప్పగింత

**రామచంద్రాపురం, జూలై 11, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ అతిథి గృహంను మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో జిహెచ్‌ఎంసికి (బల్దియాకు) అప్పగించారు. అతిథి గృహం జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉండటంతో ప్రజలు తమ అవసరాలకు వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందని రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ వి భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిలు ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు దృష్టికి తేగా అతిథి గృహాన్ని బల్దియాకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌క ఆదేశాలు జారీ చేయడంతో కలెక్టర్ వెంటనే స్పందించి అతిథి గృహానికి సంబంధించిన పత్రాలను ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమీషనర్ బాలయ్య, స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేష్‌లకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి హయాంలో అతిథి గృహాన్ని నిర్మించడం జరిగిం దని గుర్తు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయరాం, ఆర్‌ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు బిఎస్‌పి మద్దతు



మాట్లాడుతున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు

**కొల్చారం, జూలై 11 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా బీఎస్పీ అధ్యక్షులు కుతాడి నర్సింలు, శాంతికుమార్, రవిగౌడ్, దేవయ్య, రత్నయ్య, చిలిపిచెడ్ మండల అధ్యక్షులు పారిశుధ్య కార్మికులకు మద్దతుగా మండల కేంద్రమైన కొల్చారంలో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు వెంటనే గౌరవ వేతనంతోపాటు, అంబేద్కర్ 256 రోజులు పని దినాలు చేసినవారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్న అంశం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుం దని, పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం సమంజసం కాదన్నారు. వారికి వెంటనే 19,300 రూపాయలు వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయంలో మఠం భిక్షపతి ప్రత్యేక పూజలు



కేతకి ఆలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర టిపిసి చైర్మన్ మఠం భిక్షపతి

**ఝరాసంగం, జూలై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర టిపిసి చైర్మన్‌గా నియామకం అయిన మఠం భిక్షపతి మంగళవారం ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భిక్షపతిని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో భిక్షపతి పాద ప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు భిక్షపతికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు స్వామి దిలీప్‌కుమార్ జ్యోషి, వీర సంగయ్య స్వామి, ఆలయ ధర్మకర్త ఎంపీ నాగన్న, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

## భూపాల్‌రెడ్డిని సన్మానించిన మంత్రి కెటిఆర్



రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి కేటిఆర్

**రామచంద్రాపురం, జూలై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన వి.భూపాల్‌రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలుసుకున్నారు. మంత్రి నివాసానికి వెళ్లిన భూపాల్‌రెడ్డిని మంత్రి కేటిఆర్ శాలువా కప్పి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. తనకు అవకాశం కల్పించిందుకు మంత్రి కేటిఆర్‌కు భూపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పులిమామిడి రాజు

**సదాశివపేట, జులై 11, ప్రభాతవార్త :** సంగారెడ్డి పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆశాడ మాసాన్ని పురష్కరించుకుని నిర్వహించిన భోనాల ఉత్సవాల్లో బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొని ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు తలపై బోనాలు పెట్టుకుని ఊరేగింపుగా ఎల్లమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలకు హాజరైన పులిమామిడి రాజును గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ మాజీ ఎంపిటిసి వసంత మృతి

**రామాయంపేట, జూలై 11 ప్రభాతవార్త:** లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నంద్రబోయిన వసంత సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం ఎంఎస్‌ఎస్‌వో సభ్యుల ద్వారా తెలుసుకున్న మైనంపల్లి రోహిత్ ఆమె అంత్యక్రియల కోసం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎంఎస్‌ఎస్‌వో సభ్యుల ద్వారా మృతురాలి కుమారుడికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎస్‌వో నియోజకవర్గ సభ్యులు పరశురాంగౌడ్, మండల నాయకులు కమ్మరి రమేష్‌చారి, కాసుల నవీన్, శ్యామ్‌రాజ్, షిరిగే ప్రశాంత్, రాకేష్, శ్రీకాంత్‌గౌడ్, రజినీకాంత్, భాను, శ్రీధర్, మహేష్, శ్రీకాంత్, సమీర్, శివప్రసాద్, గణేష్, వంశీ, షరిగే శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**వసంత కుటుంబానికి డిసిసి అధ్యక్షుడి ఆర్థిక సహాయం..**

లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ వసంత కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తన వంతు సహాయం అందజేశారు. సుమారు 5 వేల రూపాయలను అంత్యక్రియలకు ఖర్చుల కోసం ఆ గ్రామ ఎంపీటీసీ నాగులుగౌడ్ ద్వారా ఆమె కుటుంబ సభ్యులకు పంపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ నాగులు, మండల అధ్యక్షులు శ్యాంరెడ్డి, గ్రామానికి చెందిన మెంగర్తి అరుణ్‌కుమార్, కాసుల వెంకటేశం, చింతల యాదగిరి, వడ్ల పరమేష్, రాగుల రాజు, సాయిలు, ఎండీ శంభుమియ, మద్ది నర్సింలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సపాయి కార్మికుల సమ్మెకు బిఎస్‌పి మద్దతు



సపాయి కార్మికులకు మద్దతు లెలుపుతున్న బిఎస్‌పి నాయకులు

**దుబ్బాక, జులై 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలోకొద్ది రోజులుగా సపాయికార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు బిఎస్‌పి దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్ కోశాధికారి ఎడ్ల శంకర్‌లు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సపాయి కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పచ్చదనం పరిశుభ్రతకు కోసం సపాయి కార్మికులు ప్రాణాలు పణంగాపెట్టి ప్రజాసేవకు తక్కువ జీతంకు పనిచేస్తున్నారని, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండాగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సపాయి కార్మికులు, పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**జోగిపేట, జూలై 11, ప్రభాతవార్త:** ఆశాడ మాసాన్ని పురష్కరించుకుని మంగళవారం జోగిపేట పట్టణంలో ఘనంగా భోనాల ఉత్సవాలు జరుపుకున్నారు. పట్టణంలోని తూర్పు గోళంలో నిర్వహించిన భోనాల ఉత్సవాల్లో అందోల్ శాసన సభ్యులు చంటి క్రిరణ్ పాల్గొని బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి జోగిపేట ప్రజలకు భోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాటలను ఆలపిస్తూ, చిందులు వేసూ కాలనీ వాసులను ఉత్సహ పరిచారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు

**మునిపల్లి, జులై 11, ప్రభాతవార్త:** మండలంలోని చిలపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ నాయకులకు ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగెలు తెగిపడి మహిళ మృతి

**నర్సాపూర్, జూలై 11.ప్రభాతవార్త:** అకస్మాత్తుగా విద్యుత్ తీగెలు తెగిపడి ఒక మహిళా అక్కడికక్కడే మృతి చెందిన సవంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు గ్రామస్తుల కథనం ప్రకారం... అచ్చంపేట గ్రామానికి చెందిన బోయిని వరమ్మ (62) తమ ఇంటి నుండి కిరాణ కొట్టుకుపోయి తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా బోర్ మోటార్‌లకు వెళ్ళె కరెంటు తీగెలు తెగిపోయి ఆమె పై బలంగా పడటంతో విద్యత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు బోయిని వరమ్మ కు ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉందని వారందరికి పెళ్ళిల్లు జరిగాయని తెలిపారు. కరెంటు తీగెలు పడి అకస్మాత్తుగా బోయిని వరమ్మ మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నర్సాపూర్, జూలై 11, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ ల కు సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చె ప్రతి పిర్యాదులను ఆన్‌లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎవరైనా బాధితులు 100 కాల్ కు ఫోన్ చేస్తె తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు.పాత నేరస్తుల పై నిఘాపెట్టి ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ద్విచక్ర వాహన దారులకు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ ల్గున్నారు.

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**జహీరాబాద్ (కోహీర్), జూలై 11, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పార్టీకి సేవలందిస్తూ ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు చేరిపోయిన కార్యకర్త కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బీమా చెక్కును అందచేశారు. నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన ఔష మల్లేశం బిఆర్‌ఎస్ పార్టీలో క్రీయాశీల సభ్యత్వం కల్గి పార్టీ అభ్యున్నతికి సేవలు అందించారు. ప్రమాదంలో మల్లేశం మృతి చెందడంతో బిఆర్‌ఎస్ పార్టీ తరపున 2 లక్షల రూపాయలు విడుదల కాగా మంగళవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు మల్లేశం నివాస గృహానికి చేరుకుని మల్లేశం చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు 2 లక్షల భీమా చెక్కును అందించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కిరణ్, గ్రామ సర్పంచ్ నర్సింహులు, మద్రి సర్పంచ్ రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బక్షు పటేల్, ఉప సర్పంచ్ శైలజ నర్సింలు, నాయకులు ఇబ్రాయిల్ బాబి, అట్టిక్ హుస్సేన్, నూరుల్ల , దప్పు నర్సింలు, మబ్బు గోపాల్, కిరణ్, నాగరాజ్, బండి మోహన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్‌ల ఆధ్వర్యంలో ఆషాఢ ఉత్సవాలు

**సదాశివపేట, జూలై 11, ప్రభాతవార్త:** ఆషాఢ మాసాన్ని పురష్కరించుకుని పట్టణంలోని గ్రామ దేవతల ఆలయాల్లో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుల విజయకుమార్ నేతృత్వంలో మంగళవారం గ్రామ దేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు నైవేథ్యాలు సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు బిట్ట రాజు, మంత్రి రాజేందర్, పాషా, సుధాకర్, సంఘం నాయకులు జయ చింతన్, కరుణాకర్, శ్రీనివాస్, మహేష్, మల్లేశం, వీరేశం, అశోక్, దేవదాస్, మధు, నరేష్, సంగమేష్, వీరు, మల్లేష్ రాథోడ్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

## హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ఎంపిక షురూ

**పాపన్నపేట, జూలై 11, ప్రభాతవార్త:** ఈ నెల 14, 15వ తేదీలలో జిల్లా కేంద్రమైన మెదక్‌లో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి నాగరాజు, పాపన్నపేట పిడి చంద్రమోహన్ వేరు వేరు ప్రకటనలో పేర్కొన్నారు. హకీంపేటలో స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి, 5వ తరగతిలో చేరిక కోసం మెదక్‌లో ఎంపిక చేయడం జరగుతుందన్నారు. మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో 4వ, 5వ తరగతుల్లో చదువుకుంటున్న బాలబాలికలు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో చేరేందుకు అర్హులని, అందుకు మెదక్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించే ఎంపిక కార్యక్రమానికి విద్యార్థులు చేరుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పూర్తి వివరాలకు 9347344440, 9440490236లను సంప్రదించాలని వారు విద్యార్థులకు సూచించారు.

## రైతు బీమా నమోదు ప్రక్రియ ప్రారంభం

**కంగ్టి, జూలై 11, ప్రభాతవార్త:** కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతుల నుంచి రైతు బీమా కోసం వ్యవసాయ అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. రైతు భీమా కోసం 18 సంవత్సరాల నుంచి 60 ఏండ్ల వయసు గల రైతులు అర్హులని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. జులై 10వ తారీఖన ప్రారంభమైన ధరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 5వ తేదీ వరకు రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ఏఈఓలకు రైతు బీమా కోసం ధరఖాస్తులు అందించాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.

## న్యాల్‌కల్‌లో పంచాయతీ సిబ్బంది సమ్మె



న్యాల్‌కల్‌లో సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బంది

**న్యాల్‌కల్, జూలై 11, ప్రభాతవార్త:** పంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ న్యాల్‌కల్‌లో సిబ్బంది సమ్మెను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సంగయ్య మాట్లాడుతూ పంచాయితీ సిబ్బంది అందరిని పర్మనెంట్ చేయాలన్నారు. 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన 19వేల బేసిక్‌ను చెల్లించాలని, అంతవరకు జిఓ 60 ప్రకారం స్వీపర్లకు 15వేలు పంపు ఆపరేటర్లకు, ఎలక్ట్రీషియన్లకు, డ్రైవర్‌లకు, కారోబార్‌లకు, బిల్ కలెక్టర్‌లకు 19వేల 5వందల రూపాయలు చెల్లించాలన్నారు. ప్రమాదం జరిగిన మరణించిన కార్మికుని కుటుంబానికి 10లక్షల నష్టపరిహారరం చెల్లించాలన్నారు. 51 జీఓను సవరించాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, సిబ్బందికి పిఎఫ్, ఈఎస్‌ఐ, ప్రమాద భీమా, గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికే ఉచిత విద్యుత్ : ఎమ్మెల్యే

**జోగిపేట, జూలై 11, ప్రభాతవార్త:** రైతులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ఏమాత్రం అవగాహన లేదని అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ దుయ్యబట్టారు. రైతులకు 3 గంటల ఉచిత విద్యుత్ సరిపోతుందని రేవంత్‌రెడ్డి ఏ శాస్త్రీయ ప్రాతిపదికన మాట్లాడారో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రైతులకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుండటంతో రైతులు పంటలను పండించుకుని ప్రశాంత జీవనం సాగిస్తున్నారని, 60 ఏండ్ల కాంగ్రెస్ హయాంలో ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి ఉండేది కాదా అని చురకలు అంటించారు. రైతు జీవితం చిన్నా బిన్నం అవుతున్నట్లు గ్రహించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా పథకాలను అమలు చేస్తూ రైతు జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. రైతుల సంక్షేమం పట్ల పాటు పడుతున్న బిఆర్‌ఎస్‌ను విమర్శించే నైతిక హక్కు రేవంత్‌రెడ్డికి లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ మాయమాటలను నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరన్నారు. రైతు సంక్షేమ కోసం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 5లక్షల కోట్లు వెచ్చించారని, కాంగ్రెస్ హయాంలో రైతుల కోసం ఎన్ని కేటాయించారో ప్రకటించాలని రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రశ్నించారు.

## రెండు వందల మందికి లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ

**దుబ్బాక, జులై 11, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గ స్థాయిలో ఉచిత లైసెన్స్ కార్యక్రమాన్ని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక ఎంపి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిగా అనేక మంది లైసెన్స్‌ల కొరకు దరఖాస్తు చేసుకోగా మొదటగా రెండు వందల మందికి సిద్దిపేట కేంద్రంలో ఆర్‌టిఏ కార్యాలయంలో ఉచితం లర్నింగ్ లైసెన్స్‌లను మంగళవారం బిఆర్‌ఎస్‌వి కార్యదర్శి శేకర్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ పాపని సురేష్ గౌడ్, ఆర్‌టిఏ మెంబర్ ఈర్షద్ హుస్సేన్‌లు కలిసి మంగళవారం అభ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అనేక మందికి ఉచితంగా లర్నింగ్ లైసెన్స్‌లను అందించడం జరుగుతుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీతోనే దుబ్బాక నియోజకవర్గం మరింతగా అభివృద్ది చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె దగ్ధం

**వెల్దుర్తి, జూలై 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుకునూరు గ్రామంలో సోమవారం సాయంత్రం నాగులు పూరిగుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. దీంతో చుట్టు పక్కలవారు చూసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే గుడిసెలో ఉన్న బియ్యం, ఇతర సామాగ్రి కాలిపోగా మిగితా వస్తువులను మంటల్లో నుండి బయటకు తీసుకువచ్చారు. పూరి గుడిసెలో నాగులు, కొడుకు జీవనం సాగించేవారని, వీరు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. వీరికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని ప్రజలు గ్రామస్థులు కోరుతున్నారు.



గద్దమైన పూరి గుడిసె